KAtchaiah KAtchaiah

Sangeetha Jayantha Jayapalam

Москва
Книга по Требованию

УДК 190
ББК 192

KAtchaiah KAtchaiah
Sangeetha Jayantha Jayapalam / KAtchaiah KAtchaiah – М.: Книга по Требованию, 2011. – 70 с.

ISBN 1149528060

ISBN 1149528060

© Издание на русском языке, оформление, « YOYO Media», 2011
© Издание на русском языке, оцифровка, « Книга по Требованию», 2011

Эта книга является репринтом оригинала, который мы создали специально для Вас, используя запатентованные технологии производства репринтных книг и печати по требованию.

Сначала мы отсканировали каждую страницу оригинала этой редкой книги на профессиональном оборудовании. Затем с помощью специально разработанных программ мы произвели очистку изображения от пятен, клякс, перегибов и попытались отбелить и выровнять каждую страницу книги. К сожалению, некоторые страницы нельзя вернуть в изначальное состояние, и если их было трудно читать в оригинале, то даже при цифровой реставрации их невозможно улучшить.

Разумеется, автоматизированная программная обработка репринтных книг – не самое лучшее решение для восстановления текста в его первозданном виде, однако, наша цель – вернуть читателю точную копию книги, которой может быть несколько веков.

Поэтому мы предупреждаем о возможных погрешностях восстановленного репринтного издания. В издании могут отсутствовать одна или несколько страниц текста, могут встретиться невыводимые пятна и кляксы, надписи на полях или подчеркивания в тексте, нечитаемые фрагменты текста или загибы страниц. Покупать или не покупать подобные издания – решать Вам, мы же делаем все возможное, чтобы редкие и ценные книги, еще недавно утраченные и несправедливо забытые, вновь стали доступными для всех читателей.

Серия Книжный Ренессанс
www.samizday.ru/reprint

సంగీత జయంత జయపాలము.

నాంది.

చ. సుమతులఁ బుణ్యమూర్తులను సూనృతవాదుల దేశభక్తులన్
విమలుల సత్కృపాకరుల వేడ్కలరారగ నెప్డు ప్రోవుచున్
గుమతుల శిక్ష సేయుచు న కుంఠితలీల జగంబునేలు శ్రీ
రమణుఁడు సర్వసద్గుణ వి రాజితుఁ డేలును గాక సభ్యులన్.

సూత్ర—(నాంద్యంతమున) అతివిస్తరంబేల? నటీ! నీ యలంకారము పూర్తియైనచో నొకసారి యిటురమ్ము.

నటి—(ప్రవేశించి) నాథా! వచ్చితిని. నగలు శృంగారించుకొనుటలో నొక్కింతయాలస్యమైనది. క్షమింపుఁడు.

సూత్ర—నీకును నీ పిచ్చిపట్టినదా. ఆహా! కాంతలెంత య నాభిలాషఁ బడుచుండిరి.

నటి—నాథా! నాయజ్ఞానంబున కాగ్రహింపకుఁడు.

సూత్ర—రమణీమణీ! నిన్ననలేదు. ఈ కలికాలంబునఁ గాంత లెట్లుండిరో తెలియును గదా.

సీ. బొట్టు మోటంచును బొట్టుపెట్టుటమాను
భామామణుల్ కదా బ బలినారు
పతిసేవ విడనాడి పరపూరుషుని జేరు
పూఁబోఁడు లెందరో పుట్టినారు
మానాభిమానంబు మానకింతేని సం
సారులే దొమ్మర సానులైరి
పరపూరుషుని జేరఁ బ్రాణేశ్వరుని జంపు
బింబోష్ఠు లెందఱో వెలసినారు

తే. గీ. [illegible] విపిన చిత్రగతుల । జెలఁగు [illegible]
[illegible]ద్యానంబు నిప్పుడో । క[illegible]ంతి కొల
మాఁగి విహరించి మదికి సౌ । ఖ్యంబుఁగూర్చు
కొందుమో ప్రాణహితుఁడ యా । నందమెసఁగ.

జయపా—మిత్రమా !

తే. గీ. కుసుమఫలవితానంబులు । కొమరుమిగిలె
నందనోద్యానమనఁగ నా । నందమొదవె
నిందువిహరించి కడుసుఖ । యించి పిదప
గృహముఁజేరంగఁబోదము । కీర్తిసాంద్ర.

జయం—మిత్రమా ! నీయిచ్చవచ్చినట్లా చరింతము. అదిగో! ఆకాసారంబున కేఁగి యచ్చట నొకింతవిశ్రమించివృక్షంబులనుండివచ్చు మందమారుత సౌఖ్యంబును గాంచుదము. (కాసారము జేరుచున్నారు.)

జయపా—మిత్రమా! స్నేహమునకు మించినప్రశస్తమైనవస్తు వీజగంబున లేదుకదా! అందుమనమిత్రత్వమునుగురించి నుడువఁదరంబు గాదు, మనమైత్రికి భంగముగలిగింప మనజనకులెంతయో ప్రయత్నముచేసిరికదా. దానఁ బ్రయోజనంబేమియు లేదు.

జయం—సఖా! ఇట్టిది యొకరివలన నగుకార్యము కాదు. మన మైత్రిని బురహరుఁడువచ్చి బాపవలెనని ప్రయత్నించినను బాయువారము కాము. ఇది యాచంద్రతారకంబుగ వెలుఁగునదే. నీమనంబున నెట్లున్నదో మాత్రము నాకుఁ దెలియదు.

జయపా—తే. గీ. కులముపోనిమ్ము కడగండ్ల । గుడువనిమ్ము
అగ్ని చల్లబడగనిమ్ము । నబ్ధి నింక
నిమ్ము జనకుండు దూషింప । నిమ్ము నీదు
మైత్రి వీడంగఁ దలఁపను । మాన్యచరిత.

జయం—అదియే నాకుఁ గావలసినది.

(తెరలోఁ బాట వినిపించుచున్నది.)

జయం—ఆ మృదుతర కంఠస్వరం బెవ్వరిదో చూచితివా ?
ఏమి గానము !

సీ. వాణీమహాసతి । వాయించువీణార
వం బిదియంచుభా । వమునఁదోఁప
సంగీతరసమిట్లు । గంగాప్రవాహమై
బాఱుచుండెనటంచు । మదికిఁదోఁప
హరిభక్తి యీరీతి । నవతారమెత్తెనా
యనఁగ వినెడివారి । కాత్మఁదోఁప
కోకిలారవమిద్ది । ప్రాకటంబుగనంచు
చిత్తంబునందున । చ్చెరువుబుట్ట

తే. గీ. సరసమై తనరెడి తన । స్వరమునెత్తి
పాటఁబాడుచు నిప్పుడీ । బాటవచ్చు
చుండె గాంచినావె! మిగుల । చోద్యముగను
నందముల కిక్కయై యొప్పు । మందయాన.

(పరికించి) అడుగో! పాటబాడుటయే కాదు.

చ. అడుగులు మెల్లగానిడుచు । నట్టిటుజూచుచు నోరచూపు సొం
పడర; పరీక్షసేయుచును । భవ్యవనంబును ; పాటఁబాడుచుఁ
వడివడిఁ బూలఁగోయుచు ను । పర్వసతీమణి సుందరత్వముల్
లలి బురడింపఁగాదగిన । నాతిని జూచితివే హితోత్తమా.

తే. గీ. తరుణిశారీర సౌందర్య । తతులు వనము
నెల్లెడలనాక్రమించి యి । ట్లెంతశోభ
గలుగఁజేయుచునుండెనో । కాంచినావె
దివ్యలావణ్యసీమ స । తీలలామ!

(మోహిని ప్రవేశించుచున్నది.)

మోహి — (స్వగతము)

(2) సాంగు— మోహిని. —జంఝూటీ రాగము—త్రిశ్రజాతి

1 నాసారిమాయదారి । నాసాటితంత్రకారి । కాంచినాతెభువిని ॥ కామినులయందుమీరు !

లేనిపోనిప్రేమచూపి । మానవులబందెవైచి । మానధనమెల్లగొని । మసిబూసిపంపుదాన॥ నాసారిమాయదారి॥

2 తంత్రములబన్ని మైత్రి । తలగ జేసిచింతనుంచు । సూత్రమును బట్టినాను । చూడుడయ్యనామహిమ॥ నాసారిమాయ॥

సీ. మాయమంత్రము బన్ని । మహితగుణాఢ్యులఁ
జెచ్చెర వశులుగాఁ । జేయుదాన
పటువేషమునుబూని । విటకాండ్ర వంచించి
ధనమునెంతైనఁ గై । కొనెడిదాన
లేనట్టిపోరు గ । ల్పించి జనుల్ మెచ్చఁ
బతిసతులను నెడ । బాపుదాన
కల్లప్రేమలజూపి । కాంతుఁదీరంగను
జేసెద జారుల । సేవకులుగ

తే. గీ. నిదియునదియంచు లేదిక । నెన్నియైన
చేయఁగాఁగల సతతంబు । చెలువుమీర
తోడివేశ్యలు నన్ను సం । తోషభావ
మూని సేవించుచుండంగ । నుర్వియందు.

మహారాజుగారు నన్ను బిలపించి జయంతజయపాలుర మైత్రికి నెట్లైన భంగముగలిగింపుమని యానతిచ్చిరికదా. ఇప్పుడా కార్యంబు నందు నే నేమరక ప్రవర్తింపవలెను. (జయంతజయపాలురఁ జూచి) ఇరుగో వారిక్కడనే తటస్థించినారు.

జయం——(మోహినినిజూచి) మిత్రమా! తరుణీమణి నిప్పుడు కనువుదీరఁ జూడవచ్చుచు చూడుము

చ. కమలభవుండు వేడ్కఁ జిర కాలము ఘోరతపంబు జేసి, యీ
కమలముఖిన్ సృజించెనటు గానియెడన్ మది నెంచి చూడఁగా
విమలమృదుత్వముల్ సొగసు వేడ్కలు నిండి చెమూపుగోపులున్
సుమహిత దేహసౌష్ఠవము శోభిలు చెట్టులు ప్రాణమిత్రమా.

భళిరా! ఈయిందుముఖి సుందరవదనారవింద సందర్శనంబుఁ జేసి నాజన్మము పావనంబైనది. ఇట్టి తరుణీశిరోమణిం గూడని నాజన్మ మేల? సఖా! ఈమె యెవ్వరో యరయుదమా?

జయపా——అరయనవసరము లేదు. ఇది మన పురంబునందుండు వేశ్యయే.

జయ——అట్లయినచో నేఁటిరేయి దీనిగృహంబునకు మనము బోవచ్చును.

జయపా——

చ. హరహర యెంతమాట హితుఁడా యిటులాడగ నెట్లు తోఁచెనో
పరవనితన్ రమించుటలు భావ్యమె శ్రేయము సంప్రదాయమే
స్థిరతర కీర్తి వన్నెగద చెల్వఁగ నవ్వరె చూచువారలున్
సిరతము మానసంబునను నీరజనేత్రియుఁ గుందుచుండదే.

జయం——నీవనిన ట్లీమె పరవనిత కాదుకదా. వేశ్యయే కదా. కావున నేఁటిరేయి నాకోరికం దీర్చుకొందు.

జయపా——మిత్రమా!

తే. గీ. ఎవఁడు ధనమీయ నాతఁడే ధవుఁడటంచు
వలపుఁ జూపించుచుండి ద్రవ్యంబు గొందు
రెపుడు నిజమైనప్రేమ లే దింతయైన
మాయలకు లంజలకొలంబు మాతృగృహము.

తే. గీ. ధనమునిచ్చిననెపుడు ము న్దరంబుగూర్చు
ధనమునీయంగ లేకున్న దరలఁజేయు
కంచుకారగడ్డ వెదకిన కరుణలేదు
వివిధ కుగుణగణోపేత వేశ్యమాత.

వేశ్యాంగనలపొందు హేయభాజనంబని నీకుమాత్రము తెలియదా ? తెలిసియుండియు నిట్లేల యజ్ఞానాబ్ధిలోఁ బడెదవు.

జయ — సఖా ! అనేకమందయాఁడలఁ దిలకించితినిగాని యీయందచందంబులుగల సుందరవదన నెందును వీక్షించియుండ లేదు. ఇక్కాంతామణింజూచినయంతనే మారుండు నాపై శరంబులఁ బఱుప సాగెను.

జయపా — పెద్దలచే హేయంబుగఁ జూడఁబడుచున్న యీవేశ్య పొందు నభిలషించుచున్న నిన్నేమని వారింపఁగలను. చాలుఁజాలు. ఇంక నీవాసంగతి గట్టిపెట్టుము.

మోహిని — (స్వగతము) అదుగో! రాజకుమారుండును నతని సఖుండును నేదియో సంభాషించుచున్నారు. ఇప్పుడు నేనొక చిత్రమును జేసి యాపిదప నేమగునో యీప్రాంతంబునందుండి వీక్షించెదను. (మంత్రికుమారుం జూచి చేసైగఁజేయుచున్నది.)

జయం — మిత్రమా ! నిన్నేటికో యవ్వారాంగన పిలుచుచున్నది. ఒక్కసారి బోయిరమ్ము.

జయపా — (వేశ్యను సమీపించుచున్నాఁడు.)

మోహి — (మంత్రికుమారుంజూచి) మంత్రికుమారా ! వచ్చితివా? ఇటురమ్ము. నీకొక రహస్యంబు జెప్పెదను. (అని చెవిలో నేదియో చెప్పి నిష్క్రమించుచున్నది.)

జయపా — ఛీ! కులటా! ఆఁడుదానవు కాఁబట్టి బ్రతికిపోతివి (అని జయంతుని సమీపించుచున్నాఁడు.)

జయం.—(జయపాలు నవలోకించి) సఖా! నిన్నా వారాంగన యేమనుచుం బిల్చె?

జయపా—ఏమియు లేదు. ఏదో రహస్యము చెప్పెదనని చెవిలో "వడ్లగింజలో బియ్యపుగింజ" యని పలికి తనదారిని బోయెను.

జయం—ఏమి! అట్లని చెప్పిపోయెనుగా! వంచన జేయుపలుకు లెప్పుడు నేర్చుకొంటివి?

(3) సాంగు—జయంతజయపాలుర డైలాగుమోహన-రూపకము

1 జయపా॥ దైవసాక్షీ నామాటయధార్థము సుమి నమ్ముమీ॥ దైవసా॥
ఈవేశ్యలమాయమాట । లిట్లమోసగించుమీ॥ దైవసా॥

2 జయంతు॥ చాలుచాలుచలువ్రడవని । చాలమోసపోయితి॥ చాలు॥
పిలచివడ్లగింజలోని బియ్యమంచు జెప్పునా॥ చాలుచాలు॥

3 జయపా॥ అనృతమాడు వాడగాను । అనలసాక్షిగానేను । మనసు
కలతపరచిమనల । మైత్రిచెరుప । జెప్పనా॥ దైవసాక్షి॥

7 జయం॥ నాకుదెలుపనిచ్చలేక । సాకుపన్ని నావుగా । రాకునా
దు చెల్మికినిచి । రాకుగలైనాకిక॥ చాలుచాలు॥

జయపా—నీపాదసాక్షిగ నిక్కంబుబల్కితిని. ఇందసత్యమెంత మాత్రమును లేదు. అనుంగుసఖా! నాసంగతి నీవెఱింగియు నిట్లేల పల్కెదవు?

జయ—ఓరీ! జడమతీ! నీసంగతి నెఱుంగక మోసపోతిని. ఆహా! ఎంత టక్కుటమారవిద్యలు నేర్చితివి! నేనభిలషించిన యారమణింగూడ దలంచి యా కాంతతో నెద్దియో సంభాషించి నాయెద్దననృతంబులు బల్కుచుంటివా?

తే. గీ. బాల్యమిత్రుఁడవంచు నా కై భావమందు
దలఁచితినిగాని యీరీతి కై దలఁపలేదు

భళిర గనుగొంటినేఁడు నీ ॥ మైత్రిమహిమ
చాలుఁజాలింక నిదె నమ ॥ స్కారమయ్య.

జయపా—(తనలో) అక్కటా! ఆటక్కులాడి యెంతగార్యంబు చేసెనుకో ఎప్పుడును నాయందు నిందవేయని ప్రాణసఖుండు నేఁడిట్లు పలుకసాగెను. ఇప్పు డేమి చెప్పుదును? (ప్రకాశముగా)

ఉ. తల్లినిగోరినట్లుసుమి ॥ తథ్యముబల్కుచు నుంటెనిప్పు డు
త్ఫుల్లసరోజనేత్రి రతి ॥ బొందఁదలంచిన వాఁడనేని నా
యుల్ల మసత్యముఁ బలుకఁ ॥ నొప్పదు నీకడ, నివెఱుఁగవే
సల్లలిత ప్రతాపగుణ ॥ సాగర నీవిటులాడఁ బాడియే?

జయం—ఈమాటలకేమి లెమ్ము. ఎంతటివారైనను నిట్టి సమయంబులం దన్నృతంబులాడి తీరుదురు. ఆహా! చిన్నతనంబునుండియు నిన్ను నమ్మి మోసపోతిని.

తే. గీ. పాముఁ గనుఁ బాలువోయుచు ॥ భవ్యమతిని
పెంచి పెద్దదానిగఁ జేయ ॥ నంచితముగఁ
గరుణబూనక కఱచెడి ॥ కరణిగాఁగ
నొప్పుచున్నది నీనేస్త ॥ ముర్వియందు.

జయపా—(తనలో) ఆహా! ఇప్పుడేమందు. అయ్యో! ప్రాణపదంబగు సఖుండు నన్ను నిష్కారణంబుగ నిందించుచున్నాఁడు. కట్టా ఏమి సేయుదును? (ప్రకాశముగా)

తే. గీ. లేదు నాయందు దోషంబు ॥ లేదులేదు
ఎపుడు మోసంబు చేయఁగ ॥ నెంచలేదు
అన్నృతమాడంగఁ దలఁపలే ॥ దాత్మయందుఁ
గరుణఁ జేపట్టి రక్షింపు ॥ వరసఖుండ.

మిత్రమా! బాల్యంబువిగ నెన్నఁడును నీతో నసత్యమాడక నాప్రాణములకన్న నిన్నెక్కుడుగఁ బ్రేమించుచు సంసారము నైననుసరక

గాక నీతోడిదె లోకంబని చరించుచున్న నన్నీరీతింబలుక న్యాయమా?

జయం—చాలుఁజాలు. ఇంకననవసర ప్రసంగము చేయఁబోకుము.

ఉ. చాలునుజాలు స్నేహితపు సంగతులన్ గనుగొంటి జక్కఁగా
బేలతనంబుబూని యవివేకుడనై చరియించినాఁడ నీ
లీలను మైత్రి; చిత్రమగు లీలల వంచఁ జేతువంచు నో
బాలిశ! యెంచలేదెపుడు భావమునందున వేయునేటికిన్.

ఇంక మారువలుకక గృహంబునకుఁబొమ్ము. నామిత్రత్వమును నేటినుండి మఱచిపొమ్ము.

జయపా—సఖా! ఎంతకర్ణకఠోరములగు పల్కులఁబల్కుచుంటివి?

మ. అకటా! నన్నిటులాడ బాడియగునా హా! మిత్ర! యేమందు? న
య్యకలంకాత్ముని వేదసాక్షిగను హా యంచెప్డు దోషంబు లే
దొకయింతేనియుఁ జెల్లునే యిటులుకోపోద్యోగముంబూనగా
నిఁక నేడేడకుఁబోదు దిక్కెవరు నీవే కాక భూమండలిన్.

జయం—

మ. బ్రతిమాలన్ బని లేదు లేదు వినుమా పల్మాటలింకేల, ని
శ్చితముం దెల్పితినీదు స్నేహమిఁక గాంక్షింపఁగఁ జిత్తంబు, స
మ్మతినిం బూనది కేమిచేసెదను బొమ్మా వేగ నన్వీడి, సు
స్థితసౌఖ్యంబును జెందు వారవనితన్ జెల్వొందగాఁ గూడుచున్.

జయపా—హరహరా! ఎట్టిమాటలాడుచుంటివి. నిన్నుబాసి నేనెందుబోగలను. మిత్రమా! నామనంబు బరిశోధించుట కిట్టులాడుచుంటివా లేక నాకర్మఫలం బిట్టులుండెనా. నిన్ను విడనాడి త్రుటికాలంబైనను జీవంబులతో మనగలనా? నీవిషయమై నేనెప్పుడును ద్రోహంబు దలపలేదు. అట్టిదేదైన నుండెనేని గరుణింపుము.

జయం—(స్వగతము) ఈదుర్మార్గుడు నన్నిదివఱకెంత మోసము చేసినాఁడో. ఈతని స్నేహంబున మఱగి నేను సంసారసుఖంబులుగూడ

మఱచియుంటిని. ఇంక నేను నేటిదినంబున మాతండ్రిగారి సెలవుగైకొని మాయత్తవారింటికేఁగి జాయందిలకించెద.

జయపా—స్నేహితుడా! నాప్రార్థనమంగీకరింపవా.

జయం.—ఇంక నీవాసంగతి దలపెట్టకుము (అని నిష్క్రమించుచున్నాఁడు)

(4) సాంగు—జయపాలుడు ఖీల్వారాగము-ఆదితాళము

1 ఎంతచేసెనీవేశ్యతా । మంతనమున మామైత్రిచెరచెనయ్యో॥ ఎం॥ పిలచివడ్లగింజలోననున్నది । బియ్యపుగింజనిపలికె । నాచెలువుడిట్టిమాటనమ్మకెంతయు । నలిగినన్ను బోనడచె । యీాయలఘుచింతనెట్లుదాటిబ్రతుకుదు । నవనిలోనహాశౌరీ । గిరిధారీ । యేదారీ । దనుజారీ॥ ఎంతచేసెనీవేశ్య॥

2 ధరణిలోనవేశ్యకాంతలెంతటి । తంత్రమైనబన్నుదురు । శరధివారిచేట చెరగనేర్తురు విరతురావమోక్రాల । యీసరసి జాండముబంతులట్లకొని । చక్కగనాడెదువారు । మననీరు । ధననారులిలవారీ॥ యెంతచేసెవేశ్య॥ యెంతచేసె॥

జయపా—అక్కటక్కటా! ఆమాయలాడి యెంతచేసినది. దానిమూలంబుననఁగదా మాస్నేహము భంగమైనది. అయ్యయ్యో! తృటికాలంబైనను నన్ను బాసి యెరుంగనిమిత్రుండు నన్నుఁబాసె. హా! దైవమా! నాకిట్టిచింతగూర్ప నీకు న్యాయమా. (యించుక యూరకుండి) స్నేహంబునకు మించిన వస్తువు మరియొండు లేదుకదా. ప్రాణమిత్రుఁడగుజయంతుఁడే నామైత్రివలదని నిరాకరించినప్పుడు నేనీపురంబుననుండనేల? సన్యాసివేషంబు ధరియించి నాయిచ్ఛవచ్చినస్థలంబులందుఁ జరించుచుఁ గాలంబు గడపెదను. (నిష్క్రమించుచున్నాఁడు.)